" ఓ వృక్షమా ! నన్నెంత అవమానపరచుచున్నావు నీ చిగురుచేత " అని వాపోయింది ఆ వామాక్షి. వృక్షంమాత్రం ఏమని ఓదార్పగలదు ?

" ఓ మత్తకాశినీ ! నీవుకూడా నావలెనే ఒకచో నాకస మునూ భూమినీ నమ్మి క్రొమ్మింంచులో మెరనేదానవుగాక పర దేశాటనమొనరుస్తూ నీదేశాటనలో నీమానమును అభిమానమును గోల్పోతివి ?"

విచ్చకత్తె తలవంచింది.

" చెట్టెక్కి-చిగురు కోయంగతగను,
చెట్టుపీడలమర్చు ప్రాయముకుతగను. "

తొలియేట కోరుకొన్న వరం మలియేట కోరడానికి ఆమె కెందుచే నమస్కరించలేదనేది ప్రకృతికి నాటికీ నేటికీ విడని సమస్య అయివుంది !

.... .... .... .... ....

పర్పు గిర్పు చూడ్డంలేదు, ఆయా గీయా అడ్డంలేదు—

## కాకికి కంపార్టమెంటల్ వైద్యం

కన్నా ? పన్నా ? కాకికి డాక్టరు ఊదదీసింది ?

" పడియుండదె హాయసంబు పదినూరేండ్లున్ !" అనో—
" మనియుండదె వాయసంబు మరినూరేండ్లున్ !" అనో—
పద్యపాదం బాగా జ్ఞాపకం రావడంలేదు ; కాని కాకిని గురించి మాత్రం ప్రసిద్ధ సిద్ధాంతం ఏమిటంటే, అది చాలాకాలం జీవించే పక్షి అనీ, ఏకాక్షి అనీ.

ఇలాంటి కాకి ఒక పర్యాయం ప్రయాణం చేస్తూ చేస్తూ, భూలోకంమీద ఒకానొక పట్నం చూచింది. ఆ పట్నంపేరు "ఆయర్దాయపురం" అని విలిఖింపబడివుంది. ఆ పట్నంలో ఒక కట్టడం చూచింది. ఆ కట్టడంపేరు "ఆరోగ్యధామం" అని విలిఖింపబడివుంది. అయితే పట్నంలో ఒకానొక ఎత్తు చెట్టుమీద అది ప్రాలడంలో కనిపెట్టింది "గోరీలదిబ్బ". ఆ దిబ్బమీద కోటానకోట్లు గోరీలున్నాయి. "ఇన్ని గోరీలున్న ఈ వూరు 'ఆయుర్దాయపుర' మేమిటి, ఇలా అర్థంలేని పేర్లు పెట్టుకుని, తగుదునమ్మా యని తిరిగేవాళ్ళు వీళ్ళెవళ్ళు ? మృగాలా ? నగాలా ?" యని తొల్త ఆ పట్టణనివాసుల్ని గురించి పరామర్శించింది. అందున్నవారు ద్విపాత్తులు భాషావేత్తలు అయినా, వట్టి నేతిబీరకాయ రాయళ్ళని తెలిసికొంది. కాని ఆరోగ్యధామంలోనికి ఊరికే జనం వస్తూపోతూవుండడం కాంచింది. కాంచి ఒకవేళ యీ వూరికంతకూ ఆయువుపట్టు ఈ ఆరోగ్యధామమనే కట్టడమేమోనని యందులోకి చొరబడి చూదా మనుకుంది. అందాకా బీదల వంటయిండ్లల్లోకి గెంతడమే తెలుసును గాని ఆ కాకికి ఆరోగ్యధామంలాటి పెద్ద పెద్ద భవనాల్లోకి ప్రవేశించడం ఎఱుగదు. అక్కడి ప్రసాధన, ప్రక్రియ దానికి సుతరాం తెలియదు.

ప్రవేశాంగణంలో ఒక బొత్తి చూచింది. ఆ బొత్తిలోకి తలదూర్చింది. లోపల గదిలోంచి, తలొంచుకునే ఏదో వ్రాసుకొంటూ, వెంటనే—"నీపేరు ?" యని అడిగాడు. "కాకి" అంది ఇది. "ఏకాకి ?" యని అడిగాడు తలెత్తకుండానే. "ఏ కాకి" అంది. యతగాడు "ఏ" ఇంటిపేరుగాజేసి "ఏ. కాకి" చీటీమీద వ్రాస్తూ—"వయస్సు ?" అన్నాడు తన

గదిలో గోడను గడియారం చూస్తూ. "వెయ్యి" అంది. యతడు తనకు తోచినంత వేసుకోవచ్చి నన్నట్లుగా ఎవో కొన్ని అంకెలు సెకనుల సమేతంగా వేసికొన్నవాడై—"ఏమిటి జబ్బా?" అన్నాడు. "ఏమి జబ్బో చెప్పడం నాకు తెలిస్తే ఇఖ లేనిదేమిట" ని—"కావు కావు" మంది. ఆ గుమస్తా—"అఆవమోక" ని కలం సిరా ఇంత తలకు రాసుకుంటేనే—"దంతాలశాఖ అదేన" ని వ్రాసి ఆ చీటీ అలా గిరాటేశాడు. ఆ చీటీ ముక్కున పెట్టుకొని శాఖ శాఖ వెతుకుంటూ అడుక్కుంటూ తుద కెలాగైతేం, అధోలోకంలో అన్నట్టు దిగుభవనంలో ఓమూల ఆ దంతాలశాఖను తెలుకుంది.

తాను పొందిన చీటీ—ముక్కునున్నదాన్ని—అలా డాక్టరుగారి బల్లమీద వుంచింది. అక్క డొక్కచోటనే డాక్టరు గారికి పేషెంటుకూ డైరెక్టు కాంటాక్టు అని గుర్తించింది. వేరే నర్సు గిర్సు చూడ్డంలేదు. ఆయా గీయా అడ్డురేదు.

ఆ డాక్టరుగారు తన బల్లమీద పెట్టిన చీటీ చూస్తూ, రోగిముఖం చూడకుండానే—"కదిలే పండ్లు లాగించుకోమని ఈ వ్యక్తికి నేను సలహా యిస్తున్నాను." అని వ్రాసి పారేశాడు అడ్డంగా చీటిమీద. కావి యది చదువుతూ పకాల్ను నవ్వింది. డాక్టరు కాకివంక చూచాడు, కినిసాడు. "చూశు! విన్నేంచేస్తారో ఉన్న కన్ను షీకించి వేయిస్తాన" ని తిన్నగా కంటిడాక్టరుకు రిఫర్ చేశాడు. కాకి—డాక్టరుగారూ! నావల్ల నేరమేమున్నదండీ? కాకికి దంతాలుండవని లోకప్రసిద్ధమేకదా! తమరు దంతాలు అమరుస్తారేమో నానోటినిండానని నేనొస్తే నన్నిల్లా అన్యాయం చెయ్యడం మంచిదాండీ!" యని అడిగింది. ఆ ప్రశ్న వినడాని కక్కడ డాక్టరు ఏడీ? యప్పటి కప్పుడే

ఎదోపనిమీద మాయమైపోయాడు. వార్డుబోయ్ హాష్ంటూ తలుపులేశాశాడు.

దేవుడా మంటూ కాకి ఆ చీటీ తీసుకొని, ఒక్కింత నిదానించి, ఆ డాక్టరు మంచివాడై, ఆ డాక్టరుమాట వినక తనకు రెండోకన్ను యమరుస్తాడేమో యందఅకూ రెండు కళ్ళు వుంటే తన ఖర్మమేం కాలింది ఒక్క కంటితో మసలడానికి? ఇది ఆరోగ్యధామమని యనుకుంటూ ఇదీ ఒకందుకు మంచికే వచ్చిందని ఆ చీటీ ముక్కున పెట్టుకొని—"కంటిశాఖ ఎక్కడ? ఎక్క" డంటూ కనబడ్డవారినల్లా కనుక్కుంటూ బయలుదేరి ఆ శాఖ నెలాగైతేం మర్నాటికి తెలుసుకుంది.

కంటిడాక్టరు కాకి చీటీ చూస్తూ కాకిని పట్టుకుని తిరగేసి, బోర్లేసి, రెక్క లొత్తిగించి. ముక్కు చిత్తగించి దాన్ని గంటన్నరసేపు వేపుకుతింటూ—"నీ రెండో కన్ను ఎక్కడవుంది? కానమే! కాకమా!" అన్నాడు. కాకి పకాల్న నవ్వింది. డాక్టరు కినిసాడు. కినిసి పళ్ళు కొరికాడు. కాకి జడియకుండా ఇంకా పకాల్న నవ్వుతూ—"కాకంటే ఏకాక్షి కాదండీ? మీకు ఆమాత్రం తెలియదూ డాక్టరుగారూ?" యని అక్కడ మటి ఆగితే ఉన్నకన్ను కూడా ఊడ పెఋకగలడు ఆ కోపిష్టి అని అట్టే ఆకాశానకు ఎగిరిపోయింది.

ఎగిరిపోతూవున్న కాకి రెక్కలక్రింద ఒక రెక్కనీడను కంటివైద్యుడూ, ఒక రెక్కనీడను దంతాల వైద్యుడూ నేల మీద విలుచుండి చూస్తూ—"కన్నా? పన్నా? దానికి మనం ఊడదీసింది? ఓ. కె. ఎంత నిసర్గంగా ఎగురుతూవుంది?" అని యన్యోన్యం ప్రశ్నించుకుంటూ అభినందించుకున్నారు.